ఆదిలాబాద్-మంచిర్యాల
సూర్య
www.suryaaa.com
◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్
మంగళవారం 14 జనవరి 2025 , పేజీలు 05


# ఫేక్ కాల్స్‌తో తస్మాత్ జాగ్రత్త





**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

"హలో... మేము సిబిఐ నుండి మాట్లాడుతున్నాం... మీరు ఈ మధ్యలో ఒకరి దగ్గర నుంచి లంచం తీసుకున్న విషయం మాకు తెలిసింది మీద కేసు కాకుండా ఉండాలంటే వెంటనే ఒక నెంబర్‌కి లక్ష రూపాయలు ట్రాన్స్ఫర్ చేయండి.

" హలో మేం పలనా లక్కీ సంస్థ నుంచి మాట్లాడుతున్నాం మీకు కోటి రూపాయల లక్కీ లాటరీ తగిలిందండి. ఈ డబ్బులు మీకు చేరాలంటే మీరు వెంటనే మా నెంబర్ కి 50, 000 ట్రాన్స్ఫర్ చేయండి.

మరో ఇద్దరు ప్రముఖులకు వాట్సప్ కాల్స్‌లో న్యూడ్ కాల్స్... బయట తెలిస్తే పరువు తమ పరువే పోతుందని. భయం ఇలా ఫేక్ కాల్స్ తో అనేక రకాలుగా ఇటు ప్రజలను అటు ప్రముఖులను అనేక రకాలుగా కేటుగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు.

పట్టణాలతో సహా చివరికి పల్లెటూరు ప్రజలను కూడా కేటుగాళ్లు వదలడం లేదు, ఈ మధ్యకాలంలో అత్యంత మారుమూల మండలమైన తిర్యానిలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. మండలానికి చెందిన ఓ గిరిజనుడు లక్కి లాటరీ తగిలింది అన్న ఫేక్ కాల్స్ తో సుమారు 10 లక్షల వరకు సమర్పించుకున్నాడు. తీరా అది కేటుగాళ్ల పని అని తెలవడంతో బోరుమంటూ పోలీసులకు సమాచారం అందించాడు. ఈ మధ్యలో కాలంలో మండలంలోని విజయనగరం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులకు నాప్టాల్ పేరు మీద కోటి రూపాయల లక్కీ లాటరీ తగిలినట్టు లెటర్లు కూడా వచ్చాయి.

## కేటుగాళ్ల మాయజాలం

ఇక ఈ మొత్తం వ్యవహారంలో కేటుగాళు చకచక్యంగా వ్యవహరిస్తున్నారు వారి నెంబర్ చూస్తే అది మన దేశం నుండి వచ్చినట్లు కనపడదు... వారు హిందీ... లేక ఇంగ్లీషులోనే మాట్లాడుతారు.... అటు తెలుగులో కూడా మాట్లాడుతూ ఇంటి పేరుతో పాటు వ్యక్తి పేరు చెప్పడంతో ప్రజలు నిజమేనని నమ్మి మోసపోతున్నారు.

## సైబర్ క్రైమ్ పై పోలీసుల అవగాహన

సైబర్ క్రైమ్, ఫేక్ కాల్స్ పై పోలీసులు ఎంత ప్రచారం చేస్తున్నప్పటికీ ఇంకా అది పూర్తిగా కిందిస్థాయి ప్రజల వరకు వెళ్లలేదు.... దీంతో ఏదో ఒక ఫోన్ రావడం వారు చెప్పిన విషయాలతో ఆందోళన చెందడం... కొందరేమో డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది. సైబర్ క్రైమ్ ఫేక్ కాల్స్ విషయంలో పోలీసులు ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

---

### అభివృద్ధికి సహకరించాలి,

# ఆటంకం కల్పించవద్దు

### -మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాలలోని వ్యాపార ప్రాంతాల్లో రోడ్ విస్తరణ,భూగర్భ మురికి కాలువ ప్రణాళికను



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు.సోమవారం రోడ్ వెడల్పులో భాగంగా కూల్చివేతలను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ రోడ్,మెయిన్ రోడ్, శ్రీనివాస టాకీస్ రోడ్,వాటర్ ట్యాంక్ రోడ్‌లలో భూగర్భ మురికి కాలువలు,ఫుట్ పాత్ నిర్మాణం జరుపుతున్నట్లు చెప్పారు.



ఫిబ్రవరిలో పనులు చేపట్టి జూన్ వర్షాకాలం లోపు నిర్మాణాలు పూర్తి చేసి సుందరీకరణ చేస్తానని భరోసా ఇచ్చారు.భూగర్భమురికి కాలువలు,కేబుల్ వ్యవస్థ గురుంచి విన్న ముఖ్యమంత్రి రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీ లలో ఇదే ప్రణాళిక అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారని తెలిపారు. అభివృద్ధికి సహకరించాలని ఎవరు ఆటంకం కల్పించవద్దని కోరారు.పట్టణంలోని గోదావరి తీరాన మహాప్రస్థానం నిర్మాణ పనులను పరిశీలించారు.మంచిర్యాల నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.కర్షకులకు ఎంతో ఇష్టమైన పండుగని అన్నారు. కుటుంబసభ్యుల సందడి,పిండి వంటలు,కొత్త బియ్యంతో భోజనం ఇలా సంతోషంగా పండుగ జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కౌన్సిలర్లు, నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

### పోలీస్ ఆధ్వర్యంలో

# గిరిజన వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**గుడిహత్నూర్: జనవరి 13 మేజర్ సూర్య న్యూస్**

గుడిహ త్నూర్ పోలీస్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని మాన్కపూర్ గ్రామంలో ఆదివాసి వృద్ధులకు ఇచ్చోడ సిఐ భూమేష్ మరియు ఎస్సై మహేందర్ దుప్పట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నైపథ్యంలో చలి తీవ్రత పెరిగిందని నేపథ్యంలో వృద్ధులు ఇబ్బందులు పడకుండా తమ వంతు 100 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశామని అన్నారు గంజాయి నిర్మూలన,మహిళలపై నేరాలు రోడ్డు భద్రత సురక్షితమైన డ్రైవింగ్,హెల్మెట్ ధరించడం,ట్రిపుల్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,మైనర్ డ్రైవింగ్,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సై మహేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఆసిఫాబాద్ జిల్లాలో

# మంత్రి సీతక్క పర్యటన





**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

పంచాయితీ రాజ్, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధనసరి సీతక్క సోమవారం జిల్లాలో సుడిగాలి పర్యటన నిర్వహించారు.రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆర్చ్ పనులకు శంకుస్థాపన చేశారు. ,ఆసిఫాబాద్ మండలం జన్కాపూర్ లో రూ. 1 కోటి 35 లక్షలతో బాల సదన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.రూ. 19 లక్షలతో నిర్మించిన ఆదర్శ అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించార.వాంకిడి మండల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను జూనియర్ కాలేజ్ అప్గ్రేడ్ చేశారు.,జన్కాపూర్ లోని సబ్ జైల్ జంక్షన్‌లో రోడ్డు రోడ్డు భద్రత మసోత్సవంలో భాగంగా హెల్మెట్ లను పంపిణీ చేసి ర్యాలీ ప్రారంభించారు. కెరమెరి మండలం జోడేఘట్ లో పర్యటన అభివృద్ధికి 4 కోట్ల 96 లక్షలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేయనైనది.

---

# గిరి ప్రజలు సైబర్ నేరాలు, మత్తుపదార్థాల పట్ల అవగాహన కలిగివుండాలి

### - జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**కడెం,జనవరి 13, సూర్య మేజర్ న్యూస్ :**

సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తలు తప్పక పాటించాలని నిర్మ జిల్లా ఎస్పీ జానకి షర్మిల సూచించారు. సోమవారం కడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామలైన గంగాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఎస్పీ పర్యటించి గిరి ప్రజలకు సైబర్ నేరాలు,మత్తుపదార్థాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని నేరాలను నియంత్రించేందుకు ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గుర్తు తెలియని వెబ్ లింకులు కానీ మెసేజ్లకు కానీ స్పందించి వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దని అలాగే గిరిజన గ్రామాల్లో గాంజా, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అని కోరారు. అనంతరం కడెం ప్రాజెక్టులో తెలంగాణ టూరిజం వారు ఏర్పాటుచేసిన బోట్‌లో ఎస్పీ తన కుటుంబ సభ్యులతో కలిసి పర్యటించి ప్రాజెక్టు ప్రకృతి అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రాజేష్ మీన, సిఐ సైదారావు, ఎస్సై కృష్ణ కుమార్ రెడ్డి, పోలీసులు సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.






సూర్య
మంగళవారం 14 జనవరి 2025

# భీమ్ పోరాట స్ఫూర్తితో అభివృద్ధి

## - పంచాయతీరాజ్ శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క)

**కెరమెరి,సూర్య మేజర్ న్యూస్**

భీవమ్ పోరాట స్ఫూర్తితో అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. సోమవారం జిల్లా లో చేపట్టిన పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ,ఎమ్మెల్సీ దండే విట్టల్,ఎమ్మెల్యేలు కోవలక్ష్మి వెడ్మ బొజ్జు ,అదనపు కలెక్టర్లు దీపక్ తివారి ,డేవిడ్ తో కలిసి భూమి పూజ చేశారు.రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయ దారిలో రూ: 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్వాగత తోరణం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆసిఫాబాద్ పట్టణం జనకాపూర్ లో రూ. 1 కోటి 35 లక్షలతో బాల సదన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.వాంకిడి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను జూనియర్ కాలేజ్‌గా అప్ గ్రేడ్ చేశారు.జన్కాపూర్‌లో రూ: 19 లక్షలతో నిర్మించిన ఆదర్శ అంగన్వాడీ భవనం ప్రారంభించారు. రోడ్డు భద్రత మసోత్సవంలో భాగంగా హెల్మెట్ పంపిణీ చేసి ర్యాలీ ప్రారంభించారు.అనంతరం కెరమేరి మండలంలో జోడేఘాట్ లో రూ: 4 కోట్ల 96 లక్షలతో పర్యాటక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.కోట పరందోలి గ్రామంలోని జంగుబాయి పుణ్య క్షేత్రం వద్ద సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల వెనుక జల్ జంగిల్ జమీన్ కోసం పోరాటం చేసిన భీమ్ ప్రాణ త్యాగాలు ఉన్నాయన్నారు. చరిత్రను తిరిగి రాసిన జోడేఘాట్ ప్రాంతాన్ని చారిత్రాత్మకమైన్ టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భీమ్ వర్ధంతి ,జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు ఈ ప్రాంత ఆదివాసీల డిమాండ్ మేరకు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ముందుకు వెళుతున్నాయి అన్నారు.తెలంగాణ పోరాటం కూడా భీమ్ స్పూర్తితోనే ముందుకు వెళ్లడం జరిగింది ఆదివాసీలను విద్యలో ముందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ట్రైబల్ అడ్వైజరి కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని ఆదివాసీల అభివృద్ధికి సంక్షేమానికి



తీసుకోవాల్సిన అంశాలపై చర్చించి ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు.ఆదివాసీలకు దుప్పట్లు పంపించేశారు.రోడ్డు భద్రత మహెూత్సవంలో భాగంగా ఆసిఫాబాద్‌లో మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి నడపడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని రోడ్డు ప్రమాదాల నివారణకు వ్యక్తిగత భద్రత అవసరమని బార్లకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు పెట్టడం కంటే హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వాహనదారులు భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆత్రం సుగుణ, నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్, సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సమాజంలో పత్రికల పాత్ర కీలకమైనది

## - సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క

**ఆసిఫాబాద్ ప్రతినిధి 13 జనవరి సూర్య మేజర్ న్యూస్**

సమాజంలో పత్రికల పాత్ర కీలకమైనదని జిల్లా ఇన్చార్జ్జి మంత్రి సీతక్క అన్నారు సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా జోడేఘాట్ హట్టి వద్ద మంత్రి సీతక్క సూర్య క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య



విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు.సమాజంలో పత్రికల పాత్ర కీలకమైనదని వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికలో పనిచేసే జర్నలిస్టులకు కూడా స్వేచ్ఛ ఉండాలన్నారు. నిర్భయంగా నిస్సంకోశంగా వార్తలు రాసి నిజానజాలనునిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు .ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధిగా పత్రికలను ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాటి పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కె విశ్వ ప్రసాద్ ఎమ్మెల్సీ దండే విటల్ ఎమ్మెల్యే కోవల లక్ష్మి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఏ ఎస్ పి చిత్తరంజన్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

## -ఎమ్మెల్యే రామారావు పటేల్

**భైంసా టౌన్,జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

సంక్రాంతి పండుగా సందర్భంగా భైంసా పట్టణంలోని నరసింహ కళ్యాణ మండపంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో



నిర్వహించిన ముగ్గుల పోటీలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా పండుగలు నిలుస్తాయని అన్నారు.చిన్నారులు,మహిళలు, మన సంస్కృతిని ప్రతిబింబిస్తూ ముగ్గులు వేయడం అభినందనీయమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. నారిశక్తి-మహాశక్తి అని మహిళలను గౌరవించే సంస్కృతి కేవలం భారతదేశానికి మాత్రమే ఉందని కొనియాడారు.అనంతరం సంక్రాంతి ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు.మొదటి బహుమతి డి.లక్ష్మి, ద్వితీయ బహుమతి భాగ్యశ్రీ,తృతీయ బహుమతిని అభినందన అందుకున్నారు.పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహకంగా భగవద్గీత పుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పెండేపు కాశీనాథ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ దామోదర్‌రెడ్డి,ప్రముఖ పూజారి బబ్రు మహారాజ్,బి.ఆర్.ఎస్. నాయకులు విలాస్ గాదేవార్, ఆర్ఎస్ఎస్ బాధ్యులు సరికొండ దామోదర్,కృష్ణదాస్,డాక్టర్‌నగేష్,వెంకట్ రెడ్డి, గోపాల్, జి.రాజేశ్వర్,వెంకటేష్,విరాట్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

బెజ్జూర్,జనవరి 13,సూర్య మేజర్ న్యూస్:

బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన కావిడే సుమలతకు సీఎం సహాయనిది నుంచి మంజూరైన చెక్కును సోమవారం బిజెపి నాయకులు అందించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ డా.పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు లబ్ధిదారు ఇంటికి వెళ్లి చెక్కును అందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సామల తిరుపతి,మెస్రం రాజారాం,అన్నారం తిరుపతి,ఏలేశ్వరం రమేష్,పొన్న ప్రవీణ్,ఎర్రోజు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల

## - విజయ బేరి కార్యక్రమం విజయవంతం చేయాలి

## ఎం ఆర్ పి ఎస్

**సారంగాపూర్ , జనవరి 13 ,సూర్య మేజర్ న్యూస్**



సారంగాపూర్ మండల కేంద్రంలో మాదిగ, మరియు ఉపకులాలు కలిసి మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని మండల కమిటీ తరఫున పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగయ్య సాయెందర్ శ్రీనివాస్ లక్ష్మణ్ నరేష్ అడేల్లు ,రాకేష్ భూమేష్ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## భీరవెల్లి ఉద్యోగ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి.

**నిర్మల్ ప్రతినిధి జనవరి 13, సూర్య మేజర్ న్యూస్**

సారంగపూర్ మండలం భీరవెల్లి ఉద్యోగ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా బీరవెల్లి ఉద్యోగ సంఘం నాయకులు శ్రీహరిరావుకి పూల బొకేఇచ్చి శాలువతో సన్మానించారు.అధ్యక్షులు గంగాధర్‌రావు మాట్లాడుతూ సంఘ భవనం నిర్మాణం పూర్తిచేయుటకు నిధులు మంజూరు చేయించాలని కోరారు. సంఘ నాయకులు గంగా రెడ్డి,లక్కడి శ్రీనివాస్ రెడ్డి ,లక్కడి శ్రీదేవి,భాస్కర్‌రెడ్డి,గణేష్,నర్సయ్య ,లతీఫ్ తదితరులు ఉన్నారు.



## బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అన్నప్రసాదన

**కాసిపేట,జనవరి 13, సూర్య మేజర్ న్యూస్**

బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అన్నప్రసాదన కార్యక్రమం నిర్వహించారు. కాసిపేట మిత్ర బృందం



ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి 50 స్టీల్ ప్లేట్స్ ను ఇవ్వగా, రాపర్తి పద్మ - వెంకటేశం దంపతులు 50 స్టీల్ ప్లేట్లు, వుటూరి సాయి కుమార్ 100 స్టీలు గ్లాసులు ఇచ్చారు.అనంతరం సాయి కుమార్ దాతలకు సన్మానం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి

# పేదల పాలిట వరం

## - మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్

**మందమర్రి, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్.**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం లాంటిదని, నిరుపేద బాధితులకు సిఎం సహాయనిది ఎల్లపుడూ అండగా ఉంటుందని, నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ కోరారు. మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామానికి చెందిన శెట్టి సుగుణ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార మంజూరైన 40000 వేల రూపాయల చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి సొమవారం లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కమల మనోహర్ రావు, ఆసంపల్లి రాజయ్య, నాయకులు అబ్బు, ఎగుడ రాయమల్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మాంజ దారంతో
# ప్రజలకు తప్పని తిప్పలు



**కడెం,జనవరి 13, సూర్య మేజర్ న్యూస్ :** ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు మాంజ దారాలు వాడొద్దు అంటుంటే పలు షాపుల యజమానులు మాత్రం అమ్మకాన్ని అపట్లేదు. వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా కడెం మండల పోలీసులు ఇటీవల మాంజ దారాలను షాపులలో అమ్మకూడదు అంటూ షాపుల వారికి సూచనలు చేసిన , వారు ఆ సూచనలను పట్టించుకోవడం లేదు. సోమవారం రోజున కొంత మంది బాలురు పతంగులకు మాంజ దారాన్ని కట్టి పతంగులను ఎగరవేస్తుంటే దారం తెగి అటుగా వెళ్తున్న కారు అద్దానికి చుట్టి కారు అద్దం వంగి పోవడం జరిగింది. ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇకనైనా పోలీసు వారు నామమాత్రంగా మాంజ దారాలను అమ్మే షాపులను చూడకుండా, మాంజ దారాలను అమ్మే, కొనే వారికి కఠిన చర్యలు వుండేలా చూసి, ఎలాంటి ప్రమాదాలు జారకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు పోలీసు వారిని కోరుతున్నారు.

# అభివృద్ధి పేరిట అక్రమ రవాణా

**నెన్నెల,సూర్య మేజర్ న్యూస్**

అభివృద్ధి పేరిట అక్రమ రవాణాను కొందరు కాంట్రాక్టర్లు అభివృద్ధి పేరిట అక్రమ మొరం దందాకు తెరలేపారు. యదేచ్ఛగా లారీలో తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇంటి



ముందు పోసుకోవడానికి ట్రాక్టర్ అనుమతి ఇవ్వని మైనింగ్ అధికారులు, ఈ విషయాల్లో మాత్రం నోరు మెదపకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నెన్నెల మండలం ముప్పారం ప్రాంతంలోని సర్వేనెంబర్ 674లో గల ప్రభుత్వ భూమిలోని మొరం అక్రమంగా తరలించకపోతున్నారు. బెల్లంపల్లి మండలం చంద్రపల్లి గ్రామానికి వేస్తున్న రోడ్డు కోసం వాడుతున్నారు. మొరం తరలింపు కోసం మొదట కాంట్రాక్టర్ నామమాత్రంగా రెవెన్యూ అధికారులు కలిసి అనుమతులు కావాలని అడిగాడని, వారు ఆర్డీవో కలెక్టర్ వద్ద అనుమతులు తీసుకోవాలని చెప్పారని తెలిసింది. కానీ సదరు కాంట్రాక్టర్ ఇవేమీ పాటించకుండా స్థానిక నాయకుల పేరు చెప్పి ప్రతి రోజు దాదాపు 50 లారీలు మొరం తరలిస్తున్నాడని స్థానికులు చెబుతున్నారు. ఇదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే నా ఇంటికి తీసుకపోతున్నానా. రోడ్డు కోసమే కదా అంటూ నిర్లక్షపు సమాధానం ఇస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వానికి రావాల్సిన లక్షలాది రూపాయలు ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోని నాధుడే లేకుండా పోయాడు. అక్రమంగా మొరం తరలిస్తున్నారని అధికారులకు సమాచారం ఇచ్చిన ఫలితం లేకుండా పోతుందని బొప్పారం రైతులు చెబుతున్నారు. ఈ విషయంపై జిల్లా మైనింగ్ అధికారిని ఫోన్ ద్వారా సంప్రదిస్తే స్పందించలేదు. నెన్నెలా ఆర్ ఐ సులోచనను అడగగా అక్రమంగా మొరం తరలిస్తున్న విషయం తెలిసిందని,ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రభుత్వ భూములలలో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్న విషయంపై విచారణ చేపడుతున్నామన్నారు.

## బెల్లంపల్లిలో సంక్రాంతి పండగ సందర్భంగా ఘనంగా ముగ్గుల పోటీలు

**బెల్లంపల్లి, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ 2 మైదానంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్, కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఘనంగా సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 34 వార్డుల నుంచి దాదాపుగా 200 మంది మహిళలు పాల్గొనడం జరిగింది. మొదటి బహుమతిగా 3వేల రూపాయల చీర, రెండో బహుమతిగా 2వేల చీర, 3వ బహుమతిగా వేయి రూపాయల చీర అందజేయడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్ రావు, కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి ప్రభాకర్, మాజీ ఎంపీపీ నర్సింగరావు, మాజీ



జడ్పిటిసి తుంగల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబెర్ చిలుముల శంకర్, చిన్న రాజం, ముని మంద రమేష్, దావు రమేష్, కంకటి శీను, కాసిపేట మండల ప్రెసిడెంట్ రత్నం ప్రదీప్, బెల్లంపల్లి నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు ఎల్పుల రోహిత్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన గుడిహత్నూరు ఎస్సై మహేందర్

**గుడిహత్నూర్ జనవరి 13 మేజర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సోమవారం ఎస్సై మహేందర్ సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ లో భాగంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని సమాజానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పా జనంత్ర పోషిస్తాయని పత్రికలకు స్వచ్ఛ చాలా ముఖ్యమని వివిధ పత్రికలో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు స్వచ్ఛ ఉండాలని అన్నారు ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గ తేల్చాలని అవసరం పాత్రికేయులపై ఉందన్నారు ప్రజలందరికీ ఆధార భీమానాలతో పత్రిక రంగంలో నూతన వరవడితో ఆనాదికాలంలోనే విశ్వసనీయ మైన సమాచారాన్ని అందించే పత్రికలో సూర్య పత్రిక ఒకటి అని తెలిపారు సూర్య పత్రిక యజమానానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నేతకాని తెలంగాణ ఉపాధ్యక్షుడు బందారి రవీందర్,ముస్కు విజయ్ రెడ్డి ,షేక్,షాకీర్ , లింగం పెల్లి రాజేష్, నవీన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా
# గురుకుల పాఠశాలలు

**- ప్రభుత్వ గురుకులాల్లోనే పిల్లలను చేర్పిద్దాం**

**- బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం**

**- ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్**

**కడెం,జనవరి 13, సూర్య మేజర్ న్యూస్ :** తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణమవుతుందని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ గురుకులాలను తీర్చిదిద్దుతున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నచ్చన్ ఎల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల



పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతల తో కలిసి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ – 2025 కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో డైట్ చార్జీలను పెంచడంతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. సాంఘిక, గిరిజన, బిసి గురుకులాలలో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6నుండి 9తరగతి వరకు, సాంఘిక సంక్షేమ చాలా గౌలిదొడ్డి,అలుగునూరులో 9తరగతి సిఒఈ, అదేవిధంగా ఎస్ఒఈ ఖమ్మం, పరిగి, 8వ తరగతిలో, రుక్మాపూర్ సైనిక్ స్కూల్,మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు గాను దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థిని,విద్యార్థులు హెచ్‌టిటి://టిజిసిఈటి.సిజిజి.జిఒవి.ఇన్ ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకోవాలన్నారు. చివరి తేదీ ఫిబ్రవరి 1 అని అప్లై చేసుకునే విద్యార్థినీ,విద్యార్థులు మీ సేవ కేంద్రాలకు, ఆన్లైన్ సెంటర్లకు తమ వెంట కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, ఫోటో తప్పకుండ తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకుడు భుక్యా భిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్‌ను
# ఆవిష్కరించిన ఇచ్చోడ ఎస్సై

**ఇచ్చోడ, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్**

నూతన సంవత్సర 2025వ సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఇచ్చోడ ఎస్సైలు తిరుపతి,ఆనంద్ సాగర్. అనంతరం




ఎస్సై తిరుపతి మాట్లాడుతూ సూర్య నేటి దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజలకు సూర్య దినపత్రిక యాజమాన్యం అండగా ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య ప్రతినిధులు ముందడుగు వేయాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరేలా చూడాలని,ఎల్లప్పుడు ప్రతిబింబించాలని వాస్తవాలను రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఇద్దరు ఎస్ఐలతో పాటు మండల సూర్య రిపోర్టర్లు షేక్ షాకీర్, బోథ్ రాజేష్ , హెడ్ కానిస్టేబుల్ గంగా ప్రసాద్‌తో పాటు తోటి యాజమాన్య బృందంపల్గొన్నారు.

## శ్రీ కేతేశ్వర కంకాలమ్మ శివాలయం జాతర కరపత్రాలను విడుదల చేసిన డిసిపి



**జన్నారం,సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం పొనకల్ పొనకల్ పంచాయతీ పరిధిలోగల వీర్ల గుట్టపై ఈనెల 19న జరగనున్న శ్రీ కేతేశ్వర కంకాలమ్మ శివాలయం జాతర కు సంబంధించిన కరపత్రాలను మంచిర్యాల డిసిపి ఎగిడి భాస్కర్ ఆవిష్కరించారు. అదేవిధంగా మంచిర్యాల ఏసిపి ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ లు వేరువేరుగా కరపత్రాలను విడుదల చేశారు. జాతరకు తప్పకుండా రావాలని ఆలయ కమిటీ సభ్యులు డిసిపి ఎగిడి భాస్కర్ తో పాటు ఏసిపి ప్రకాష్, సిఐ అల్లం నరేందర్ లను కోరారు. స్పందించిన డిసిపి, ఏసిపి లు మాట్లాడుతూ దైవ దర్శనం కోసం జాతరకు తప్పకుండా వస్తామని, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏ సమస్యలు ఉన్న స్థానిక పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఆవిష్కరణలో ఆలయ కమిటీ నిర్వాహకులు చిలువేరి నర్సయ్య, పర్ల కనకయ్య, సంధ కృష్ణ, పిల్లి రవి, చిలువేరి సుధీర్ కుమార్ లు ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో
## విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

**భైంసా టౌన్,జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గంలోని వివిధ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్సీ ఉపాధ్యాయ సంఘం,మాల



ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ ను భైంసా డాక్టర్స్ అసోసియేషన్ భవనంలో అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి రాబోయే పదో తరగతి పరీక్షలలో మంచి మార్కులు పొందాలని ఆకాంక్షించారు.అలాగే నియోజకవర్గ విద్యార్థులు,యువకుల కోసం తాలుకా స్థాయి సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ విద్యార్థులు రెండు నెలలు సమయాన్ని వృధా చేసుకోకుండా స్టడీ మెటీరియల్ ని చదివి ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లా పేరును నిలపాలని అన్నారు. అలాగే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధర్మాజీ చందనే,ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మణ్ జాదే,రాజారాం దాసరి,సూర్య దాస్ మహాదే, భీమ్రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్,ఎంఐఎం సుభాష్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ గౌడ్, కౌన్సిలర్ గౌతమ్ పింగళే,బిజెపి పట్టణ అధ్యక్షుడు మల్లేష్,నాయకులు విట్టల్ కాంబ్లే, గిరిదర్ జంగ్యే,ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేష్ నాయక్,క్రాంతి కుమార్, నా,తపస్ అధ్యక్షులు రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐకి సన్మానం



**తిర్యాని,జనవరి 13 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎంబడి శ్రీకాంత్ను సోమవారం రోజున మండలంలోని గోయగం గ్రామానికి చెందిన గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచ్ దుస్స మధుకర్, పటేల్ భీమ్ పోలస రమేష్, పనస తిరుపతి,మహేష్, బొడ్డు తిరుపతి, రవీందర్, అంకతి భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు దుప్పట్లు పంపిణీ

**బోథ్, జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

సొనాల మండలంలోని మామిడిగూడ, గొల్లాపూర్, పార్డి కె గ్రామాల్లో తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు తుల అరుణ్ కుమార్, బోథ్ ఎస్సై ఎల్.ప్రవీణ్ కుమార్ లు సోమవారం వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించారు. గిరిజన గ్రామాల్లో సొసైటీ సేవలు అభినందనీయమని ఎస్సై తెలిపారు. కాగా తుల అరుణ్ మాట్లాడుతూ. రాబోవు రోజుల్లో సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై రాజశేఖర్ రెడ్డి, గ్రామాల పటేల్ లు,గ్రామప్రజలు ఉన్నారు.



# రాఘవేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు వీధుల్లో ముగ్గుల పోటీలు

**జన్నారం, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్ :**

సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం జన్నారం మండలం పొనకల్ మేజర్ పంచాయతీలో గల పలు వీధులలో రాఘవేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు నిర్వహించారు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలు రాంనగర్ కాలనీతోపాటు అక్క పెళ్లి గూడా, శ్రీలంక కాలనీ, రాఘవేంద్ర కరిమల కళాశాల, రాఘవేంద్ర సినిమా థియేటర్, గాంధీనగర్, జువ్విగూడ, వినాయక నగర్, పొనకల్ లలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పొనకల్ గ్రామపంచాయతీలోని పది వాడలలో పోటీలు నిర్వహించి ప్రతివాడకు ప్రథమ, ద్వితీయ, తృతీయ తోపాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. శ్రీరామ్ నగర్ కాలనీలో 65 మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొనగా వీటితోపాటు మొత్తం 700 మంది మహిళలు ఇతర ప్రాంతాల్లో పాల్గొని రకరకాల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. వేసిన ముగ్గులకు న్యాయాన్ని నిర్ణయితలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ప్రకాష్ నాయక్, అంగన్వాడీ టీచర్ లత లు వ్యవహరించారు. రాంనగర్ కాలనీలో ప్రథమ బహుమతి చిలువేరి నిరోష, ద్వితీయ బహుమతి జొరిగలా శ్వేత, తృతీయ బహుమతి పిల్లి సుజాతలు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర ట్రస్ట్ చైర్మన్ తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళలంటే తనకు ఎంతో గౌరవం అని, వారిని ఉత్తేజపరచడానికి సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజల సహకారంతో తాను పొనకల్



గ్రామపంచాయతీలు అనేక రకాలుగా నిరుపేదలను ఆదుకోవడం జరిగిందని అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నాధ్యేయమన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని చెప్పడంతోటే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగుతున్నామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మునుముందు రోజుల్లో చేయడానికి ప్రజాసేవ చేయడానికి అవకాశం ఇస్తారని నమ్మకం తనకు పూర్తిగా విశ్వాసం ఉందని అన్నారు. బహుమతులు అందజేసిన వారిలో మాజీ కోఆప్షన్ మెంబర్ మున్వర్ అలీ ఖాన్, తాజా మాజీ ఉపసర్పంచ్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ వార్డ్ మెంబర్లు కదార్ల నరసయ్య, జాజాల శ్రీకాంత్, బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, బిజెపి జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య, మాజీ ఎంపీటీసీ రాగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి కిషన్ కు నంది అవార్డు

**కాసిపేట, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన చొప్పదండి కిషన్ కు నంది అవార్డు దక్కింది.భాషా



సాంస్కృతి శాఖ వారి సౌజన్యంతో ఆదర్శ కళ,సేవ సంస్థ ఆధ్వర్యంలో నేర్నాల కిషోర్,అంతడపుల రమాదేవి తెల్ల మురళి మధు,సినీ రచయిత రమాదేవి,రేలారే రేలా రవి చేతుల మీదుగా నంది అవార్డు తీసుకున్నారు. అవార్డు రావడంతో కిషన్ ను పలువురు అభినందించారు.

## కుక్కల దాడిలో గొర్రెపిల్ల మృతి

**బోథ్, జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని ధన్నూర్ (బి) గ్రామంలో కుక్కల గుంపు ఒక గొర్రె పిల్లపై దాడి చేసి చంపేసాయి.ధన్నూరు గ్రామానికి చెందిన షేక్ మోహినుద్దీన్ కు చెందిన గొర్రెను కుక్కలు దాడి చేయడంతో మృతి చెందింది.ఈ సందర్భంగా బాధితుని వివరాల ప్రకారం మృతిచెందిన గొర్రె విలువ సుమారుగా 12 వేల వరకు ఉంటుందని తెలిపారు. సంబంధిత అధికారులు తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు ముఖ్యంగా గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉందని ఎక్కడపడితే అక్కడ స్వైర విహారం చేస్తూ సంచరిస్తున్నాయని



గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నేడు గొర్రె పై దాడిచేసిన కుక్కలు రేపటి రోజు చిన్న పిల్లల పైన కూడా దాడి చేయొచ్చని స్థానిక కాలనీవాసులు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు గ్రామపంచాయతీ వారు కుక్కల నియంత్రణ పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బాబా చూపిన మార్గంలో నడవాలి

**తలమడుగు జనవరి 13 సూర్య మేజర్ న్యూస్:**

నేనెప్పుడూ శ్రీ సంత్ నారాయణ బాబా మార్గంలో నడవడం వల్ల ఎంతో మనశ్శాంతిగా ప్రశాంతంగా ఎంతో ఆనందంగా జీవితాన్ని



గడుపుతున్నానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని పల్సి తాండ గ్రామంలోని శ్రీ సంత్ నారాయణ బాబా ఆశ్రమం 29 వ వార్షికోత్సవం సందర్భంగా అఖండ హరినామ మహా యజ్ఞోత్సవానికి అధికారులు ప్రజప్రతినిధులు మండల భక్తులే కాకుండా జిల్లా నుంచి మహారాష్ట్ర నుంచి కూడా అధికసంఖ్యలో భక్తులు రావడంతో గ్రామం అంతా ఓ పండగ వాతావరణం నెలకొంది. ఈ అఖండ హరినామ మహా యజ్ఞాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సన్నిధానంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ లు మాట్లాడుతూ నారాయణ బాబా క్షేత్రాన్ని గత కొన్ని ఏళ్లుగా చూస్తూ పెరిగిన వాళ్ళమని ఇక్కడికి వస్తే మనసంతా ఓ సంతోష వాతావరణం నెలకొంటుందని ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరిని సూచించారు. నారాయణ బాబాతో ఉన్న జ్ఞాపకాలను ఎప్పటికీ మరిచిపోమని ఆయన మనలో ఉండటం ఆయన మార్గంలో మనం నడవడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. అనంతరం విచ్చేసిన ముఖ్య అతిథులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించే ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి ఆస్థాన అధ్యక్షులు కిసాన్ మహారాజ్ లెక్చరర్ బలరాం జాదవ్ నాయకులు వెంకటేష్, రాజేశ్వర్, కేదరేశ్వర్ రెడ్డి, వెంకన్న, అభిరాంరెడ్డి,గంగాధర్, సుదర్శన్ రెడ్డి, పోచ్చన్న, రవికాంత్, రంజిత్, సాయి నాయకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# జాతరకు ముస్తబోతున్న శ్రీ కేతేశ్వర కంకాలమ్మ ఆలయం








## - మూడు రోజులపాటు పూజలు చివరి రోజున జాతర

**జన్నారం,జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలం పొనగల్ పంచాయతీ పరిధిలో గల వీర్లగుట్టపై వెలసిన శ్రీ కేతేశ్వర కంకాలమ్మ శివాలయం జాతరకు ముస్తాబవుతుంది. స్వామి వారితోపాటు అనేక దేవత మూర్తులు అనేక దేవతామూర్తులు వినాయకుడు, కేతెశ్వర స్వామి, కంకలమ్మ, సరస్వతీ మాత, నాగదేవత, ఆంజనేయస్వామి, నల్ల పోచమ్మ, సీతారాములు మొదలగు దేవతమూర్తులు ఆలయంపై కొలువుదీరి ఉన్నారు. ఇట్టి దేవతలకు గత పది సంవత్సరాల నుండి వైభవంగా జాతర నిర్వహిస్తున్నారు. 11వ వార్షికోత్సవ వేడుకలను జరుపుకోవడానికి ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వసన్నద్ధం ఏర్పాటు చేయుటలో నిమగ్నమయ్యారు. ఈనెల 16న శివలింగ సహిత హరిహర దేవతలకు పంచామృత అభిషేకం, తీర్థ ప్రసాదం, ద్వజారోహణం, అలాగే 17న విదియ శివలింగ సహిత పరివార దేవతలకు పంచామృత అభిషేకం, తీర్థ ప్రసాదములు నిర్వహించనున్నారు. చివరి రోజైన ఈనెల 19న ఆదివారం రోజున 11వ వార్షికోత్సవం శ్రీ కేతేశ్వర కంకలమ్మ దేవతల వార్షికోత్సవం ఘనంగా జరపడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ జాతరలో దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి అన్నదాన కార్యక్రమం సైతం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ జాతరకు హైదరాబాదు, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, జగిత్యాల్, నిర్మల్ తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రానున్నారు. ఈ స్వామి స్వయంభు శివలింగం కోరిన కోరికలు శివలింగం కోరిన కోరికలు తీర్చు స్వామి, కొలిచిన వారికి కొంగు బంగారమై వివాహము, సంతానము, ఉద్యోగ వ్యాపార సమస్యలు మొదలగు మొక్కుకొని ముడుపు కట్టుకున్న అనతి కాలంలోనే నెరవేరుతాయని నమ్మకం భక్తుల్లో ఏర్పడింది. స్వామివారికి నాగబంధం కలదు. స్వామి సన్నిధికి నాగ సర్పం వచ్చి దర్శించుకుని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తన దారిన తాను అడవిలోకి వెళ్ళిపోతుంది. పచ్చని చెట్లు ప్రకృతి రమణీయత మధ్య వెలసిన శ్రీ కేతేశ్వర కంకాలమ్మ శివాలయం వద్ద భక్తులు రోజంతా సేద తీర్చుకొని సంబరపడిపోతుంటారు. ఈ ఆలయం అభివృద్ధికి అనేకమంది దాతలు ముందుకు వచ్చి అభివృద్ధి పనులు చేయించారు. పోనకల్ గ్రామానికి చెందిన హరిహర భారత్ గ్యాస్ యజమాని పట్టాభి రామాలయ చైర్మన్ ఆలయ నిర్మాణం, గోపురాన్ని ఐదు లక్షలతో నిర్మించారు. అదేవిధంగా ప్రవాస భారతీయులు నూకల సౌజన్య శ్రీధర్ రెడ్డి నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. గాదె కీర్తి సురేష్ కుమార్ రెడ్డి నిరంజన్ తో పాటు నిరంజని దేవేందర్ రెడ్డిలు ఆలయానికి షెడ్డు నిర్మించారు. అదేవిధంగా మిషన్ భగీరథ కాంట్రాక్టర్ మాదాడి హరిత పూర్ణచంద్రరావు ప్లాట్ ఫారం ని నిర్మించారు. ధర్మపురికి చెందిన చింత లింగయ్య కమ్యూనిటీ హాల్, నల్ల పోచమ్మ ఆలయాన్ని పొనకల్ గ్రామానికి చెందిన చిలువేరి నర్సయ్య, గడ్డం భాను కిరణ్ లు నిర్మించారు. చెందిన ఖానాపూర్ కు చెందిన చిలువేరి భూదేవి ఆశన్న, మదిరే లక్ష్మి కీర్తిశేషులు పోచయ్యలు జ్ఞాన సరస్వతి ఆలయాన్ని నిర్మించారు. పొనకల్ కు చెందిన ఊరే బాలయ్య గణపతి ఆలయం, కనికరపు నరసయ్య వరలక్ష్మీ హనుమాన్ ఆలయ నిర్మాణం, పిల్లి సుజాత మల్లయ్యలు నవగ్రహాల ఆలయ నిర్మాణాలను చేపట్టి పూర్తి చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ఆలయ కమిటీ సభ్యులు, ఏర్పాటు చేయడంలో నిమగ్నమయ్యారు. ఈ ఆలయంలో ప్రతిరోజు పూజారి భూమన్న స్వామి భక్తులకు అందుబాటులో ఉంటూ దేవతామూర్తులకు ఎప్పటికప్పుడు పూజలు చేస్తూ ఉంటారు.

# ధ్యానం తోనే మానసిక ప్రశాంతత

**బోథ్, జనవరి 13,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామపంచాయతిలో గల పూలజీ బాబా ధ్యాన కేంద్రం 3 వ వార్షికోత్సవ కార్యక్రమంను భక్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా విచ్చేసిన భాగవంత్ రావ్ మాట్లాడుతూ పూలజీ బాబా చూపిన సన్మార్గంలో ప్రజలందరూ నడవాలని ప్రతి రోజు ధ్యానంను పాటించి ఆరోగ్యంగా ఉండాలని, ధ్యానంతో శారీరక ఆరోగ్యమే కాక మానసికంగా ప్రశాంతత కూడా కలుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ధ్యాన కేంద్రం అధ్యక్షులు అర్క లక్ష్మన్ ,ఆడేం పొల్లన్న,కొండిబా, మాడవి లాల్ దేవ్ టీచర్,పంద్రం శంకర్,ఆడేం యాదవ్ రావ్, తొడషం విజయ్ కుమార్,ఆచంత్ రావ్ గోపాల్, భక్తులు **పాల్గొన్నారు.**

# అంబేద్కర్ కాలని సేవ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మందమర్రి, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్.**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర ఆలయం ఏరియాలోని అంబేద్కర్ కాలని సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. సోమవారం మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో దాసరి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్సై రాజశేఖర్ - హారిక ప్రియ దంపతులు పాల్గొని ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రంగులతో అందమైన ముగ్గులు వేసేందుకు పోటీపడ్డారు. సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గుల ప్రదర్శించి, సంక్రాంతి పండుగ విశిష్ఠతను తెలిపే విధంగా వేసిన ముగ్గులు చూడ ముచ్చటగా పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన దాసరి జ్యోతి ప్రథమ, యాదగిరి శ్రీజ ద్వితీయ, ముల్కల గీత తృతీయ బహుమతి సాధించిన విజేతలకు ఎస్సై దంపతుల చేతుల మీదుగా చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆది జాంబవ సంఘం నాయకులు కంబాల రాజనర్సు, ఉప్పులేటి నరేష్, దాసరి రాజనర్సు, అంబేద్కర్ ఏరియా మహిళా మణులు లావణ్య, కనుకుంట్ల వెంకటలక్ష్మి, పుల్లకోల శారద, దాసరి రాజేశ్వరి, దాసరి రోజా రాణి పాల్గొన్నారు.

# ప్రకృతే ఆదివాసీల ఆరాధ్యదైవం మంత్రి సీతక్క

## - సాంప్రదాయ వస్త్రాలు ధరించి మొక్కుల చెల్లింపు

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**



ఆసిఫాబాద్: ప్రకృతే ఆదివాసీలకు దైవం అని మంత్రి సీతక్క అన్నారు.సోమవారం కేరమెరి మండలంలోని మహారాజ్ గుడా సయ్యద్రి పర్వతాల్లో కొలువు దీరిన జంగు బాయి పుణ్య క్షేత్రాన్ని కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్సీ దండే విటల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎంపీ సోయం బాబురావు, జిసిసి చైర్మన్ తిరుపతి,మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు , ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త , అదనపు కలెక్టర్ దీపక్ తివారి తో కలసి దర్శించుకున్నారు.గిరిజన సంప్రదాయ పద్ధతి దుస్తులు ధరించిన సీతక్క, కోవ లక్ష్మి, ఆత్రం సుగుణ అందరినీ ఆకట్టుకున్నారు.సాంస్కృతి,సాంప్రదాయల పద్ధతిలో అమ్మవారి గుహలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదివాసి సమాజం లో ప్రకృతి రూపం లో దేవుండ్లను ఆరాధిస్తమని తెలిపారు.ప్రతి వర్గం ఒక్కో పద్ధతిలో పూజ విధానం ఉంటుందన్నారు.ప్రతి ఒక్క వర్గానికి చెందిన ఆచారాలను గౌరవించల్లన్నారు. జాతి యొక్క ఆచారాలను చెప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన అవసరం లేదన్నారు. ఆదివాసీలం ఆర్థికంగా వెనుకబడి అడవులలో జీవిస్తున్నపటికి మాది ప్రత్యేక జీవన విధానం అన్నారు. ఈ ప్రాంతం లో గొండ్వన,కోయ రాజ్యాలుగా ఎలిన చరిత్ర ఆదివాసీలకు ఉందన్నారు. ఆచారా మూలాలను భావితరాలు ఆచరించేలా ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు.అభివృద్ధి అనే అంశంతో నగరికులుగా ముద్రా వేసి మన ఆచారాలు,సంప్రదాయాలు తీసివేసి మాదే గొప్పది అని ప్రచారం జరుగుతోందన్నారు. దీపం రూపం రూపంలో ఉన్న అమ్మను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు.రూ: 50 లక్షల తో జంగు బాయి దివ్య క్షేత్రంలో మౌళిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రానికి సంబంధించిన భూములకు పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ ఆదివాసీల ఆరాధ్య దైవం జంగుబాయిని వెండి టి సారి గా దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ జాతరలో అందరూ కలిసి సంస్కృతి సంప్రదాయాలను పాటించడంతో పాటు భావితరాలకు అందించాలని ప్రకృతిని పూజించడం ఈ ప్రాంతం నుండి నేర్చుకున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని రోడ్ల అభివృద్ధికి అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని వాటి నిర్మాణానికి చర్యలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్, డిసిసి ప్రెసిడెంట్ కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు, పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆత్రం సుగుణ, నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమరయోధులకు రాష్ట్ర ప్రభుత్వం ఫెన్షన్ ఇవ్వాలి- తెలంగాణ తొలిదశ సమరయోధుల డిమాండ్

**బెల్లంపల్లి, జనవరి 13, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర తొలిదశ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన, జైలు జీవితం గడిపి చనిపోయిన సమరయోధులకు, వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్, ఇతరరాయితీలు అమలు పర్చాలని రాష్ట్ర హైకోర్టు గత ఏడాది డిసెంబర్ 27న ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు డిమాండ్ చేశారు. సోమవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమరయోధులు జంజిరాల రాజన్న, కంకటి సత్యనారాయణ, జాగటిబాపు, జహంగీర్ పాష,గోసిక లక్ష్మిలు మాట్లాడారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్‌రాష్ట్రాల్లో అక్కడి సమరయోధులకు, వారి కుటుంబాలకు ఇస్తున్న పెన్షన్, ఇతర రాయితీలు అమలుపరుస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ విషయంపై తెలంగాణ సమరయోధుల సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నల్మాసు స్వామి రాష్ట్ర హైకోర్టులో కేసు వేసి 196 మంది సమరయోధుల పక్షానపోరాడి విజయంసాధించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు పరిచి తెలంగాణ సమరయోధులకు రాయితీలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన తొలి ఉద్యమంలో బెల్లంపల్లి పట్ట పట్టణానికి చెందిన అనేక మంది పాల్గొని ప్రాణాలర్పించడమే కాకుండా జైలు జీవితం గడిపారని వారుగుర్తు చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కాకా గడ్డం వెంకట స్వామి స్ఫూర్తితో బెల్లంపల్లి నుంచి టీ.నాగయ్య, సాయబ్అలీ, గోలి రామయ్యల నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడినట్లు వారు తెలిపారు. తామంతా ప్రస్తుతం నిస్సహాయ స్థితిలో కటిక పేదరికంలో జీవనం సాగిస్తున్నట్లు వారు వివరించారు.ఈ సమావేశంలో తెలంగాణ సమరయోధులు పంగ బొంద్యాలు, తోకల లింగయ్య, జెరి పోతుల మొగిలి, ముదిగొండ సత్యనారాయణ సమరయోధుల కుటుంబీకులు కాసర్ల యాదగిరి, ఈట అశోక్, తదితరులు పాల్గొన్నారు.